క్లుప్తంగా

ఏ బ్లాక్ అధ్యక్షురాలిగా పీసరి అనితారెడ్డి



నియామక పత్రం అందజేస్తున్న సునీతరావు

షాబాద్: చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలిగా పీసరి అనితారెడ్డిని నియమించినట్లు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు తెలిపారు. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఏట్ల ఎర్రవల్లి సర్పంచ్ పీసరి అనితారెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించబోయే విజయ భేరి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సదాలక్ష్మి, మండల అధ్యక్షురాలు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన



రోడ్డుపై పారుతున్న వరద

మొయినాబాద్‌రూరల్: గ్రామాల్లో గురువారం వాన దంచికొట్టింది. మండల పరిధిలోని చిన్న మంగళారం, వీరన్నపేట్, హిమాయత్‌నాగర్, బాకారం, ఎన్కెపల్లి, అజీజ్‌నగర్ ఆయా గ్రామాల్లో సాయంత్రం 5 గంటల ప్రాంతంలో దాదాపు గంట పాటు భారీ వర్షం కురిసింది. రోడ్లపై వరద భారీగా ప్రవహించింది. హిమాయత్‌నగర్ గ్రామంలో రోడ్లపై కూరగాయల వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటిలో కూరగాయలు కొట్టుకపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడింది.

పతకాలు సాధించడం అభినందనీయం



మాట్లాడుతున్న పార్థసారథి వర్మ

మొయినాబాద్‌రూరల్: 3వ జాతీయ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని వైస్ ఛాన్సలర్ జి పార్థసారథి వర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెస్లీ, పిన్నిలు అన్నదమ్ములు స్విమ్మింగ్‌లో వంద మీటర్లు, 200 మీటర్లు, 50 మీటర్లు, 400 మీటర్లు బైపిన్స్ స్టైల్ ఈవెంట్‌లో బంగారు పతకాలు సాధించడం అద్భుతమన్నారు. వారు కళాశాలకు మంచి పేరు సాధించడం గర్వకారణమన్నారు. విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

నందిగామ: మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ, సంఘీగూడ, పిట్టల గూడ గ్రామాలలో గురువారం బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని మహిళలకు సోదరుడిగా చీరలను పంపిణీ చేశారన్నారు. సుమారు 15వందల చీరలను ఆయన పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేగు సుధాకర్, శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, భాను, సత్యం, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

పండగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు

ఎస్ఐ కృష్ణయ్య

కొందుర్గు: పండగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని ఎస్ఐ కృష్ణయ్య పేర్కొన్నారు. గ్రామాల్లో గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. గురువారం కొందుర్గు పోలీస్ స్టేషన్ వద్ద వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ, ముస్లిం నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. కుల, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా ఈ విషయంలో ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.

నిరుద్యోగ యువతకు అన్యాయం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్



మొయినాబాద్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్: ఉద్యోగాల కల్పనలో కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్ పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిరుద్యోగ యువతకోసం చేపట్టిన ఉపవాస దీక్షను అనైతికంగా భగ్నం చేయడం దారుణమని, దీన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యువ మోర్చా జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్, శ్రీశైలం, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు బోయ కురుమయ్య, ప్రధాన కార్యదర్శులు సురేశ్, మురళీ, కృష్ణయ్య, నర్సింలు, పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్ ఆరోపించారు. మొయినాబాద్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిల్ మెంబర్ సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జంగారెడ్డి, పాల్గొన్నారు.



షాబాద్: మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి



కొందుర్గు: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



కేశంపేట: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎమ్మెల్యే యాదయ్య గెలుపు తథ్యం

బీఆర్ఎస్ మండల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

శంకర్‌పల్లి: ఎమ్మెల్యే యాదయ్య గెలుపు తథ్యమని, అధిష్టానం ఆదేశాల మేర ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మండల, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని మణి గార్డెన్‌లో యాదయ్యకు మద్దతుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పార్టీ నాయకులను తప్పుత్రోవ పట్టిస్తూ, ఎమ్మెల్యే యాదయ్యపై విమర్శలు చేయించడం తగదన్నారు. ఎమ్మెల్యే ఎక్కడ కూడా అవినీతికి పాల్పడలేదని వారు చెప్పారు. రత్నం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఇందిరమ్మ ఇళ్లల్లో కోట్ల కుంభకోణాలు చేశాడని వారు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్యే కాలె యాదయ్య భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గౌండ్ల రవిందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేశ్, మాజీ చైర్మన్ రాజునాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కావలి గోపాల్, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొడిచర్ల వెంకటేశ్, ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నారు, యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్‌లు చంద్రమౌళి, అశోక్‌కుమార్, చాకలి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పలు మండలాలకు చెందిన పార్టీల నాయకులు కార్యకర్తలు

చేవెళ్ల: రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నగరంలోని బీఎస్పీ కార్యాలయంలో గురువారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు గాజుల గూడెం చందు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కార్యాలయంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయార్యక్షత్రియ, అసెంబ్లీ ఇన్‌చార్జి చందు, రాజమహేంద్రవర్మ, అబ్రహం లింకన్, జామ చంద్రులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలను పెద్ద మొత్తంలో పార్టీలో చేర్చుకోవాలని చెప్పారు. పేదల పక్షాన నిలబడి, పేదల పార్టీగా బీఎస్పీ ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజు, విజయ్‌కుమార్, రమేశ్, మహేందర్, పరమేశ్, విష్ణు, రాజు, జంగయ్య, రాఘవేందర్, నర్సింలు, రాజలింగం, చరన్ మొయినాబాద్ మండలానికి చెందిన నర్సింహ్మా, అజయ్, రమేశ్, నాగరాజు, రాహుల్, శ్రీనివాస్, భాస్కర్, షాబాద్ మండలానికి చెందిన ప్రదీప్‌కుమార్, సంతోశ్, రవికుమార్, నర్సింలు, మహేందర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్ అన్నారు. గురువారం రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు గ్రామాల్లో అర్హులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు అందించే విధంగా చూడాలని కోరారు. నిధులు మంజూరై శంకుస్థాపనలు చేసిన కూడా అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ప్రారంభం కావడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆర్అండ్‌బి అధికారులను నిలదీశారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు.

వినతిపత్రం అందజేత...

ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను (ఓపిఎస్) జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని కోరుతూ ఓపిఎస్‌లు ఎంపీపీ రవీందర్‌యాదవ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనురాధ, తహసీల్దార్ అజీంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత, మండల పశువైద్యాధికారి డాక్టర్ నివేదిత, మండల విద్యాధికారి మనోహర్, ఏపీపీఎం భగవంతు, మండల వ్యవసాయ అధికారి శిరీష, ఏఈ (పంచాయతీ రాజ్) భూపాల్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి

విద్యుత్ శాఖ డీఈ యాదయ్య

షాద్‌నగర్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం ఏర్పాటునకు నిర్వాహకులు విధిగా విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ యాదయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాల సందర్భంగా పట్టణంతో పాటు, గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు విద్యుత్ సరఫరాకు విధిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు నివారించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని నివారించేందుకు ప్రత్యేక విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. 250 వాట్ల విద్యుత్ కనెక్షన్ కోసం రూ.500, 250 నుంచి 500 వాట్లకు రూ.1,000లు, 500వాట్ల పైబడితే రూ.1,500లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండపాల నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

మొయినాబాద్‌రూరల్: యువత ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహ పడకుండా స్వయం ఉపాధి ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్‌లు అన్నారు. గురువారం హిమాయత్‌నగర్ చౌరస్తాలో కోయి నూర్ స్పోర్ట్స్ అండ్ వ్యాయామానికి సంబంధించిన పరికరాల షాప్‌ను మహ్మద్ అబ్దుల్ బషీర్ ఏర్పాటు చేసిన షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు లేవని దిగులు చెందకుండా కుటుంబ పోషణకు అండగా ఉండి ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధితో ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల స్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సమగ్ర శిక్షా ఉద్యోగులు అభ్యర్థించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి సాయికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. సీఎం దృష్టికి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

కేతిరెడ్డిపల్లి గ్రామస్తుల ఆందోళన

- ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం న్యాయం చేయాలి
- గ్రామస్తుల మొర



ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్‌రూరల్: కట్టుకున్న తమ ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలని, తమను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేతిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గురువారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 2లో దాదాపు వంద మందికి పైగా200 గజాలు కొనుగోలు చేసుకొని ఇళ్లు నిర్మించుకున్నారు. 2005లో అప్పటి రియల్ ఎస్టేట్ వ్యాపారి కృష్ణారెడ్డి తమ గ్రామస్తుడేనని నమ్మి ప్లాట్లు కొనుగోలు చేసుకొని ఇండ్లు నిర్మించుకున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఆ ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయమని అడిగితే చేతులెత్తేస్తున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ద్వారా నిర్మించుకున్న ఇళ్లకు పన్నులు కూడా చెల్లిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు చేయమని కృష్ణారెడ్డిని కోరితే అధిక డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెబుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని మూడు నెలల క్రితం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా తమకు ఈ విషయంలో న్యాయం చేయాలని గ్రామస్తులు మహ్మద్ యూసుఫ్, రాజశేఖర్‌రెడ్డి, యాతం పద్మ, పల్లె నర్సింహ్మా, యాతం జైపాల్, పాండు, బోటూరి ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



నందిగామ: రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

కేశంపేట: బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 9ఏళ్లు గడుస్తున్నా నేటికి బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, నరసింహులు, రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కొంగర లక్ష్మయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని, తమ న్యాయమైన డిమండ్‌ను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, శ్రీను, బాలయ్య, మహేందర్, శేఖర్, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కేశంపేటలో

దేశం విభిన్న భాషల సమాహారం

చేవెళ్ల మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ టేనావతి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

చేవెళ్ల: భారదేశం విభిన్న భాషల సమూహామని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చింది హిందీ భాషేనని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాషగా హిందీని రాజ్యాంగంలో చేర్చిన రోజును గుర్తు చేసుకుంటూ హిందీ దివస్‌ను పాటిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ నాలుగో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు అమర్, సత్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్‌లో..

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ లోగల క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా ఆధ్వర్యంలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాషలో వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా మాట్లాడుతూ భారత దేశం వివిధ సంస్కృతులకు, విభిన్న భాషలకు, విభిన్న నాగరికతకు పేరు గాంచిందన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

ఇబ్రహీంపట్నం: చదువుకు పేదరికం అడ్డుకాదని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు అన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ప్రతిఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాలని కోరారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమార్తె సింధు ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థినికి గురువారం రాజు రూ. 25 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. 2021లో ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో టాపర్‌గా నిలిచి, నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆమెను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింధును విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశ్, మహేష్‌చారి, కరుణాకర్, సురేశ్, త్రిలోక్, శివ, జైపాల్, కిషోర్, ప్రసాద్, మనీకుమార్‌లు పాల్గొన్నారు.

తలకొండపల్లి: నిరుపేదల విద్యార్థుల చదువులకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేయూత నందిస్తున్నాడు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన రాధిక అనే విద్యార్థిని ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడుతోంది. విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఆదుకోవాలని రాఘవేందర్‌రెడ్డిని కోరింది. స్పందించిన ఆయన గురువారం రూ. 10,000 చెక్‌ను విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సింధూకు ఆర్థిక సాయం అందజేస్తున్న రాజు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి



సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేత, పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్ల సమ్మె కొనసాగుతుంది. గురువారం బీజేపీ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌భాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, ఎన్ రాజు, బుద్దుల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపడుతన్న సమ్మె మూడో రోజు కూడా కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు పీసీసీ నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ డీఈసీసీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పాండు, బాలయ్య, రాంరెడ్డి తదితరులు సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహా కార్యదర్శి అల్తి దేవేందర్, అంగన్‌వాడీ ఉద్యోగుల యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మిలు అంగన్‌వాడీల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. వాటిని పరిష్కరించేలా చూడాలని ఆయనతో మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమా, స్వప్న, ప్రవీణ, కవిత, సరస్వతి, సౌభాగ్య, ప్రేమలత, చంద్రకళ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు, సీఐటీయూ నాయకులు